వ్యాపారం దివాలా తీసినప్పుడు, ఎవర్నీ మోసం చెయ్యకుండానే బెజవాడ బ్రదర్స్ 'కేష్' చేసుకున్నారు. ఆ రహస్యం యేమిటి?

'ప్రొఫెసర్ రాజారాంగారున్నారా, అమ్మా!' అని పిలిచారెవరో. మా చిన్నమ్మాయి సుధ తోటలోనే వుంది.



# రహస్యం

పసుమర్తి వేణుగోపాలరావు

"డాడీ! ఎవరో- నీ కోసమే!" అంటూ లోపలికి చెప్పి ఆ పెద్ద మనిషిని ప్రవేశ పెట్టింది. అపుడే తమలపాకులు అందుకుంటూ, పేపరు చదువుతూ కూర్చున్నాను శ్రీమతితో - 'సెలవు పుణ్యమా' అని. నమస్కార ప్రతి నమస్కారాల తర్వాత సుఖాసీనుడైన ఆగంతకుడిలా చెప్పాడు.

'సార్, మాది బెజవాడ బ్రదర్స్ షోరూము. మీ అమ్మాయి, అల్లుడుగారు ఈ పాకెట్ మీకిమ్మని చెప్పారు. పుట్టపర్తి వెళ్తూ ఇలా ఇచ్చారు.'


'చాలా థాంక్సండీ. ఎంతో శ్రమ తీసుకున్నారు,' అన్నాను.

'అఁ, దానికేముందండీ. డ్యూటీ కదా. మిమ్మల్నీ చూసినట్లు వుంటుంది. ఈమధ్య మీరు మా షాపువేపే రావటంలేదు. బహుశా బెజవాడే రావటంలేదేమో!' అన్నాడా బెజవాడ బ్రదర్.

మా ఆవిడ పాకెట్ విప్పటానికి ప్రయత్నం చేస్తోందక్కడే. సుధ కూడా లోపలికి వచ్చి తల్లి ప్రక్కన చేరింది.

"అవునండీ. ఇదివరకటి రోజుల్లో మాకు మీ షాపులో ఖాతాలు వుండేవి. జీతాల పైకం వసూళ్ళకి ఆవేపు వచ్చినప్పుడు లేకపోతే ఏదేనా సెలవులకు వచ్చినపుడు తప్పకుండా బెజవాడ సెంటర్లో దిగేవాళ్ళం. అతరవాత మీ ఫాదర్ రోజుల్లో ఎక్కువగా మీ బ్రదర్స్ షోరూమువచ్చిన తర్వాత మారాకపోకలూ తగ్గిపోయాయి,' అంటూ మొదలు పెట్టి 'ప్రయాణం సాగిందా,' 'బిజినెస్ ఎలావుంది,' స్వామి దర్శనానికి అనంతపురంనుంచి పుట్టపర్తి ఎలా పోవాలి- వివరిస్తుంటగా,- 'అమ్మోయ్! నాకా....చీర!' ఎంతో సంబరంగా అంది సుధ. మా కాలేజీలోనే ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్నా. మాకు చిన్న పిల్ల. ముద్దు పిల్ల. పెద్దమ్మాయికి పెళ్ళై రెండేళ్ళయింది. అల్లుడు విశాఖపట్నం ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్. మా పాత విద్యార్థి. మా వూరివైపు వాడు. మనవాడే. బుద్ధిమంతుడు. నేనంటే అభిమానం వున్నవాడే. మా రాధను చేసుకోవటం. ఎమ్. టెక్. కాగానే వుద్యోగం ఇప్పించటం- అంతా సవ్యంగానే జరిగాయి. అల్లుని మంచితనం మాకు చెప్పటంకంటే ఇప్పుడు దసరా సందర్భంలో వాళ్ళు అభిమానంతో, గౌరవంతో పంపించిన కానుకలే తార్కాణం. పాకెట్ లో నాకు ధోవతుల చాపు. మా ఆవిడకి పట్టుచీర. మా సుధకి చీర వగైరాలు! బైటకి తీసింది మా శ్రీమతి.

అత్తగారి హోదాలో ఆవిడ ముఖారవిందంలోని మెరుపు నేను గుర్తించాను.



"శ్రమ ఫలితం

ఫొటో : ఎల్. ప్రకాష్, బెంగుళూర్

సాదరంగా ఆ వచ్చిన పెద్ద మనిషికి భోజన ఏర్పాట్లు చేసింది ఏవో కూతురు యోగక్షేమాలు అడిగింది. సందర్భాను సారంగా ఆయనా ఏదో చెప్తున్నాడు.

కాసేపు విశ్రాంతి. మా ఆవిడ నా ప్రక్కకి జేరింది. బెంగుళూర్‌లో ఇవ్వాలిసిన సెమినార్ తాలూకు పేపరు వర్క్ చూసుకుంటున్నాను. మరోసారి శ్రీమతి హెచ్చరిక వినిపించింది.

"ఏమంటావ్?"

"మనం కూడా దీపావళికి రాధకి - అల్లుడికీ గుడ్డలు పంపిస్తే -" ఇటువంటి విషయాల్లో నేను నిమిత్త మాత్రుడ్ని వాళ్ళు పంపించిన గుడ్డల ఖరీదు నాలుగైదు వందలు వుండవచ్చు. మేమూ ఆ మాత్రంగానైనా పంపిస్తే....ఎలా వుంటుంది?

"సరే, దానికేముంది అలాగే కానిద్దాం" అన్నాను.

"మరి అనంతపురంలో ఏం దొరుకు తాయండీ."

నాకూ తెలుసు ఆ సంగతి!

"ఏం చేద్దాం?"

"బెజవాడ బ్రదర్స్ షో రూమునుంచే మనమూ పంపిద్దాం."

ఎవరేనా అటు వాల్తేరువైపు వెళ్ళేవారుంటే తీసుకువెళ్ళి ఇచ్చేయచ్చు. పెద్ద కష్టంలేదు.

"ఎంత పైకం ఇవ్వాలంటావైతే."

"మీ యిష్టం."

నాకు ఇద్దరే- కొడుకులైనా కూతుళ్ళైనా వాళ్ళే.

"ఐదువందలు క్యాష్."

"ఓ. కే."

ఇది చెల్ల కొట్టుకునే మాటకాదు. ఇస్తే వాయనం, పుచ్చుకునే వాయనంలా ప్రతి ఎండాకాలం సెలవులకూ అల్లుడ్ని సత్కరించటం. అప్పుడప్పుడు పండగలకీ పబ్బాలకీ చెక్కులు పంపటం అలవాటే వాళ్ళు కాక ఇంకెవరున్నారు మాకు. బెజవాడ నుంచి ఇదే రకంగా పాకెట్ వాల్తేరు పంపించటంలో.

"అల్లుడూ మనం మనం ఒకటే" అనే భావం కనిపించింది.

రెండు రోజుల అనంతరం, ఆయన పుట్టపర్తి నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఐదు వందలరూపాయలూ బెజవాడ బ్రదర్ చేతిలో పెట్టాను. మా శ్రీమతి కూతురికి ఏపేమి రంగులు ఇష్టమో, బార్డర్లు మరేవేమిటో వివరించి చెప్పింది అల్లుడికి పాంటు, స్లాక్ గుడ్డలతోసహా. ఇప్పటి రేట్ల ప్రకారం మేమిచ్చిన పైకంలో ఎడ్జస్టు చేసి పంపమని చెప్పాను.

"ఇదేం కష్టం కాదండీ మా బ్రదర్స్ వెళ్తూనే వుంటాము. దీపావళి లోపలే అందజేస్తాం. విత్ యువర్ కాంప్లిమెంట్స్ ఎండ్ బెస్ట్ విషెస్!" అంటూ ఆయన సెలవు పుచ్చుకున్నాడు.

ఈ డీలింగ్‌లో నాకు పెద్దగా నష్టం వుంటుందని నేననుకోలేదు. ఆ వచ్చి వెళ్ళిన పరమాత్ముడ్ని నేను సరిగ్గా గుర్తించలేకపోయినా, అల్లుడి దగ్గరనుంచి 'కానుకలను సహృదయంతో స్వీకరించా' మని నమస్సులతో ఉత్తరం వచ్చింది- పోస్టువారి పుణ్యమాని.

దీపావళి కోటి వెలుగులను ప్రసాదించింది.

డిశంబర్‌లో మా బావమరిది కూతురి పెళ్ళి, బెజవాడలో. శుభలేఖతో వచ్చిన వుత్తరం చూడగానే మా ఆవిడ ప్రోగ్రాం ఫిక్స్అప్ చేసింది. నాకూ క్రిస్మస్ సెలవులు. మా అమ్మాయికి ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలైపోతాయి. తిరిగి సంక్రాంతికి ముందు వస్తే సరిపోతుంది. పదిరోజుల బహుముఖ కాలక్షేపం. మా అల్లుడికీ వ్రాశాను. పెళ్ళికొడుకు మా అల్లుడి కొలీగ్ట. తప్పక వస్తున్నామని వుత్తరం వచ్చింది.

పెళ్ళి బ్రహ్మాండంగా జరిగింది. డబ్బుతో కొనలేనిది బెజవాడలో ఏముంది గనక!

సద్దు మణిగాక సాయంత్రానే నేనూ, మా అల్లుడు బిసెంట్‌రోడ్ సెంటర్‌కి బయలుదేరాం వాకింగ్‌కి.

సుదర్శన్ హోటల్లో కాఫీ త్రాగాం. ఆ ప్రొప్రైటర్ నా చిన్నప్పటి ఫ్రెండు అతన్తో మాట్లాడుతూ ఎదురుగా కిటికీలో నుంచి బైట ప్రపంచంలోకి చూశాను. నాకు బాగా గుర్తు. అక్కడే బెజవాడ బ్రదర్స్ షోరూము వుండాలి. ఆశ్చర్యం వేసింది. ఆ బోర్డులేదు. మళ్ళీ చూసినా, వెతికినా కనిపించలేదు. కనుచూపుమేరలో లేచి నిలబడ్డాను. ఏమైందో తెలీని హోటల్ ప్రొప్రైటర్ నా చేయి పట్టుకుని "ఏమిట్రా నీ కంగారు" అన్నాడు.

మా అల్లుడు కూడా అదే పరిస్థితుల్లో వున్నాడు.

"మామగారూ, ఇక్కడ బెజవాడ బ్రదర్స్ షోరూము వుండాలి కదండీ, వాట్ హేపెన్డ్?" —

"అవును, అదే నేనూ చూస్తున్నాను."

"పోయిన దసరా ముందు షాపు దివాలా తీసిందిరా" అని చాలా యధాలాపంగా వార్త అందించి, ఎవరో వస్తే హోటల్ విషయాలు మాట్లాడుకుంటున్నాడు మా ఫ్రెండ్.

ఏమిటి విచిత్రం! వాటీజ్ దిస్?

నా వుద్రేకం, ఆందోళన ముఖంలో కనుపించినట్లుంది. 'మామగారూ'అంటూ పిల్చాడు మా అల్లుడు.

"మిసర్ రాజూ, బెజవాడ బ్రదర్ మీ దగ్గరికి ఎప్పుడు వచ్చాడు?"

"దసరాలో ననుకుంటానండీ."

"మా తరపున బట్టల పాకెట్ అందించాడు కదూ."

"అవును సార్."

"తర్వాతేం జరగలేదా?"

"నేను పైకమిచ్చి, మీకు దీపావళి ప్రెజెంట్స్ పంపమని.... ఫైవ్‌హండ్రెడ్స్ ఎనీథింగ్ రాంగ్ సార్?" అనుమానంగా చూశాడు.

'నో నో' అంటూనే పెద్దగా నాలోనేను నవ్వుకున్నాను అప్రయత్నంగా.

'మామయ్యా.'

అపుడే మావైపు తిరిగిన ప్రొప్రైటర్ ఫ్రెండ్ కూడా 'వాట్?' అన్నాడు.

"వినండి. దసరాముందు మా అనంతపురం, బెజవాడ బ్రదర్స్‌వచ్చి సుమారు ఐదు వందల ఖరీదుచేసే గుడ్డలు మా అల్లుడు పంపించాడని ఇచ్చాడు. అప్పుడు మేము ఐదువందలు అతనికే యిచ్చి మంచిరకం బట్టలు విశాఖపట్నం. మా అల్లుడికి అదే షాపు నుంచి పంపించమని కోరాం. తర్వాత నువ్వు చెప్పు అల్లుడూ—"

"సరిగ్గా దసరా ముందు రోజుల్లోనే విశాఖ వచ్చి బెజవాడ బ్రదర్ సుమారు ఐదు వందల ఖరీదు చేసే గుడ్డలు మీ మామగారు పంపించారని ఇచ్చాడు. అప్పుడు మేము ఐదు వందలు అతనికే ఇచ్చి, మంచిరకం సెలెక్ట్‌చేసి పండుగ కానుకగా మా మామగారి కుటుంబానికి పంపించమని కోరాం"—

"ఈ రెండూ సుమారు ఒకే సమయంలో జరిగినట్లుగా కనబడుతోంది. అక్కడికి వెళ్ళిన బ్రదర్ ఇక్కడికి వచ్చేటైము లేదు - వైస్ వర్సా! పోతే అదే దసరా ప్రాంతాల్లో షాపు దివాలా తీసిందన్న సంగతీ జ్ఞాపకం వుంచుకోవాలి గదా. దేర్ ఈజ్ మిస్టరీ-మిస్టర్ ప్రొప్రైటర్ సాబ్!"

మేము ఎక్కువగా మోసపోయింది లేక పోయినా ఏదో రహస్యం కనబడింది. పైకం విలువకి గుడ్డలు సరిపోతునే వున్నాయి.

మా అల్లుడు అడిగాడు 'ఇప్పుడు బ్రదర్స్ ఎక్కడ వున్నారు?' దానికి సమాధానం తెలిసిన మా ఫ్రెండ్ చెప్పాడు.

"దసరాల ముందు దివాలా తీసిన మాట నిజం. ఇక్కడ ముఖం చెల్లక ఒకడు ఖర్గపూర్‌లో ఏదో చిన్న బిజినెస్ చేస్తున్నట్లున్నూ, మరొకడు పుట్టపర్తి ఆశ్రమంలో భక్తుడై నట్లున్నూ తెలుస్తోందిరా. ఆతర్వాత మేమూ చూడలేదు."

ముగ్గురం మెల్లగా బైటకి నడిచాము.

బెజవాడ బ్రదర్స్ నమ్మకస్తులని పేరు వుంచి, వ్యాపారంలో నష్టం వచ్చినంత మాత్రాన మోసంచేసే మనుష్యులు కారు. ఖర్గపూర్‌లో ఒకడు, పుట్టపర్తిలో మరొకడు తలదాచుకోటంలో తప్పులేదు.

దివాలా తీసినపుడు స్టాక్‌ని కేష్ చేకోవటం, అప్పులవాళ్ళనుంచి తప్పించుకుని బయటపడటం బాగా బ్రతికినవూరిలో ఎంత కష్టమో ఎవరికీ తెలీనిది కాదు.

గుప్పిట మూసివుంచితే ఏదైనా రహస్యమే!

నాకు వాళ్ళమీద సానుభూతి వుంది

★


# వెలువడినవి

యద్దనపూడి సులోచనారాణి
స్నేహమయి 10-00

కావిలిపాటి విజయలక్ష్మి
మాస్టారుగారి అమ్మాయిలు } 10-00

శిష్టా ఆంజనేయ శాస్త్రి
అమృతలత 6-00


క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరంవీధి, విజయవాడ-2

## చిన్న పరిశ్రమలపై వివరాలుగల సీక్రెట్ గైడ్

దీని సహాయంతో మీకు ఇష్టమైన పరిశ్రమను కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి/ అభివృద్ధి పరచండి మరియు సులభంగా నెలకు వేలు సంపాదించండి ధర రు. 20/- పోస్టేజి రు. 5/- లేదా రు. 24/- ఎం. ఓ. ద్వారా పంపండి

NEW LIGHT INDL
BOOK HOUSE (2)
NEW DELHI-62

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ-రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్ మద్రాసు-17